వరి పంట పొలాలను పరిశీలించిన ఏఓ

విశాలాంధ్ర-జామి: మండలకేంద్రమైన జామి గ్రామంలో ఈమధ్య కురిసిన వర్షాలు, గాలులు నేపథ్యంలో వ్యవసాయ అధికారి ఎం. పూర్ణిమ వరి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. చలుమూరి ఏర్నిబాబు, చలుమూరి క్రిష్ణ స్వామి పొలాలను పరిశీలించి నివారణ చర్యలు వివరించడం జరిగింది. వాతావరణ శాఖ హెచ్చరిక లు నేపథ్యంలో 29 వ తేదీ వరకు మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని,రైతులు అందరు అప్రమత్తం గా ఉండాలని తెలిపారు.. వర్షం నీరు నిల్వ ఉండకుండా బయటకు పోయే విదంగా మురుగు కాలువలు తీసుకొని నీటిని వెంటనే తీసివేయాలన్నారు. గాలులకు పడిపోయిన వరి చేనును పడిపోయిన చోట నిలబెట్టి కట్టాలని, నీటిని తొలిగించిన తర్వాత తెగుళ్ళ నివరణ కు ఎకరాకు ప్రొపికొనజోలు 200మిల్లి లీటర్లు లేదా హేక్సకొనజోలు 400 మిల్లి లీటర్లు పిచికారీ చేసుకోవాలన్నారు. ఫలితంగా గింజ రంగు మారకుండా, పొడతెగులు, మాని పండు తెగులు రాకుండా నివారించవచ్చుఅని తెలిపారు. ఆలస్యం గా నాట్లు వేషే ప్రాంతాలలో దుబ్బు దశ లో వరి పంటకు నీరు తగ్గిన వెంటనే పైపాటుగా ఎకరాకు 20కిలోల యూరియా, పోటాష్ 20కిలోలు పంట ఎదుగుదల కోసం చల్లాలన్నారు. వరి కోతలు కు దగ్గర గా ఉన్న రైతులు కోతలు వాయిదా వేసుకోవాలని, గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ గ్రామ స్థాయిలో రైతులు కు అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ షేక్ అహ్మద్, వి ఏ ఏ క్రిష్ణ, రైతులు పాల్గొవడం జరిగింది.

పేదలకు ఉత్తమ వైద్యం అందించేందుకే సుఖీభవ ఆసుపత్రి

- అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించబడును
- మంత్రి కొండపల్లి చేతులమీదుగా సుఖీభవ ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: అత్యాధునిక వైద్య పరికరాలతో ఉత్తమ వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, నిరుపేదలకు సైతం అతి తక్కువ ఖర్చుతో వైద్యం చేసేందుకు సుఖీభవ ఆసుపత్రి స్థాపించడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి ఎస్ వి రామారావు. అన్నారు. ఆదివారం బాలాజీ జంక్షన్ వద్ద ఉన్న నూతనంగా ఏర్పాటుచేసిన సుఖీభవ ఆసుపత్రిని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 30 సంవత్సరాలు వైద్యరంగంలో అనుభవం ఉన్న వైద్యులు ఈ ఆసుపత్రిని స్థాపించడం అభినందనీయ మన్నారు. ప్రస్తుతం ఈ ఆసుపత్రిని స్థాపించిన డాక్టర్లకు జిల్లాతో పాటు రాష్ట్రంలో మంచి పేరు, అనుభవం ఉందన్నారు. సుఖీభవ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించాలని కోరుతున్నామన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.ఎస్.వి. రామారావు మాట్లాడుతూ ఇంతవరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉండడంవల్ల పేదలకున్యాయం చేయలేకపోయా మన్నారు. ప్రస్తుతం సొంతంగా సుఖీభవ ఆసుపత్రి స్థాపించి ప్రతి ఒక్కరికి అతి తక్కువ ధరలతో ఉత్తమ వైద్యాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇంత వరకు జిల్లాలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక వైద్య పరికరాలను తీసుకురావడం జరిగిందన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా 24 గంటలు ఉత్తమ వైద్యాన్ని అందించేందుకు సుఖీభవ ఆసుపత్రి స్థాపించడం జరిగిందన్నారు. విశేష అనుభవం కలిగిన డాక్టర్లతో నిరంతర పర్యవేక్షణతో ఆసుపత్రి ఉంటుందన్నారు. పేదవారికి నిరంతరం అతి తక్కువ ఖర్చుతో ఉత్తమ వైద్యం అందిస్తామన్నారు. కేవలం సేవా దృక్పథంతో వైద్యాన్ని అందించేందుకు సుఖీభవ ఆసుపత్రి స్థాపించడం జరిగిందన్నారు. అనంతరం జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చే ఐసీయూని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలోమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ పి వి శివరాం, డాక్టర్ ఏ శరత్ కుమార్ పాత్ర, డాక్టర్ జె శ్రీకాంత్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, బి శెట్టి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

మోంథా" తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రానున్న నాలుగు రోజుల పాటు "మొంథా" తుఫాను ప్రభావం మన రాష్ట్రంపై చూపుతుందని, ఈ తుఫాను కాకినాడ-విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఎక్కువగా వుందని, ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. గతంలో వచ్చిన హుదూద్-హుదూద్, "నీలంతుఫానులను దృష్టిలో ఉంచుకొని అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. "మొంథా" తుఫాను ప్రభావంతో తీరం వెంబడి బలమైన గాలులు, భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మత్స్యకారులు ఎవరు కూడా అక్టోబర్ 26 నుండి 29 వరకు సముద్రంలో వేటకు వెళ్ళవద్దని హెచ్చరించారు. మొంథా తుఫాను కారణంగా జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి సెలవులను కూడా రద్దు చేసినట్లు తెలిపారు. జిల్లాలో తీర ప్రాంత మండలాలైన పూసపాటిరేగ, భోగాపురం అధికారులను సిబ్బందిని ముందస్తు చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ముందస్తు చర్యలులో భాగంగా తుఫాను షెల్టర్ హెూమ్ లను, సహాయక శిభిరాలను సిద్దం చేయాలని, తుఫాను తీవ్రతను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను షెల్టర్ హెూమ్లకు, సహాయక శిభిరాలకు తరలించడం, అవసరమైన మేరాకు జేనరేటర్లు, జేసిబిలు, ఎలెక్ట్రికల్ రంపాలు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అధి కారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీస్ అధికారులు విద్యుత్, రెవిన్యూ, పంచాయతీరాజ్, మునిసిపాలిటి అధికారులతో సమన్వయము చేసు కుంటూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పూసపాటిరేగ ఎస్.ఐ. 9121109447, భోగాపురం రూరల్ సి.ఐ. 9121109428, భోగాపురం పోలీస్ స్టేషన్ సి.ఐ. 9121109445 లను సంప్రదించవచ్చని కోరారు.

అధిక వర్షాల వల్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



విశాలాంధ్ర-విజయనగరం,కంటోన్మెంట్: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయు గుండం ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరి పంటకు నష్టం వాటిల్లే అవకాశముందని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలనీ కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ నేపథ్యంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచిస్తూ వ్యవసాయ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ ఖరీఫ్ 2025లో జిల్లాలో మొత్తం 1,04,828 హెక్టార్లలో వరి సాగు జరిగిందని ప్రస్తుతం పంటలు పాలుపోసే దశ నుండి కోత దశ వరకు వివిధ దశల్లో ఉన్నందున రైతు సోదరులు తక్కువ కాల పరిమితి గల రకాలు, కోతకు సిద్ధంగా ఉన్న పంటను వర్షాలు తగ్గేవరకు కోయకూడదని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేసారు. పొలాల్లో నిల్వ ఉన్న అధిక నీటిని వెంటనే బయటకు పంపించాలని సూచించారు . కోతకు ముందు వర్షాలు వస్తే, వరి వెన్నులపై లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపిన ద్రావణంతో పిచికారీ చేయాలని, తడిసిన పనలను ఉప్పు నీటిలో (లీటరు నీటికి 50 (గ్రా. ఉప్పు) ముంచి ఆరబెట్టి చిన్న చిన్న కుప్పలుగా వేయడం ద్వారా గింజలు 10-15 రోజులు పాడవకుండా ఉంటాయని పేర్కొంది. ఉప్పు నీరు వాడటం సాధ్యంకాని పక్షంలో, తడిచిన పనలను కుప్పలుగా వేసి పైభాగంలో ఉప్పు పొడి చల్లాలని తెలిపారు.నూర్చిన తరువాత వరి ధాన్యం తడిస్తే, ప్రతి క్వింటాల్ వడ్లకు ఒక కిలో ఉప్పు, 4 కిలోల ఊక, ఎండుగడ్డి కలిపి కుప్పలుగా వేసి వారం రోజులు ఆరనివ్వడం ద్వారా వర్షాల ప్రభావం నుండి వరి పంటను రక్షించుకోవచ్చని తెలిపారు.

పాలవలసలో రూ.2 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభం

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో పాల వలసలో మండల పరిషత్ నిధులు నుండి అభివృద్ధి పనులను రూ.2 లక్షలుతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు బూర్లె శ్రీను, సర్పంచ్ వల్లూరు రాము, వార్డు మెంబర్లు పొట్నూరు సరస్వతి , అప్పలనాయుడు, రామినాయుడు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గిరిజన హాస్టల్ విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో గిరిజన విద్యార్థి మృతిచెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరలోకి వెళ్ళితే అల్లూరు సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం భీంపోలు నందు గిరిజన ఉన్నత బాలికల పాఠశాలలో గల హాస్టల్లో 5వ తరగతి చదువుతున్న సమరెడ్డి. అంజలి(10), అనారోగ్యంతో మృతి చెందింది.. గత వారారోజుల నుంచి అనారోగ్యం కుటుంబసభ్యులు ఎవ్వరు వెళ్లినా పంపించని హాస్టల్ యాజమాన్యం, కుటుంబసభ్యులకు ఫోన్ చేసి మీపాపను తీసుకెళ్లండి అని చెప్పగా తల్లితండ్రులు ఇంటికి తీసుకెళ్లారు అంజలి పరిస్థితి క్షీణించడంతో హుటాహుటిన శృంగవరపుకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు చికిత్స చేసి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ఎస్ కోట ప్రాంతీయ ఆసుపత్రి వద్ద మృతి చెందిన అంజలి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అనంతగిరి పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

మంత్రి కొండపల్లిని కలిసిన టౌన్ కమిటీ, మండల కమిటీ నాయకులు

విశాలాంధ్ర- విజయనగరం, ఫోర్ట్: తెలుగుదేశం పార్టీ టౌన్ కమిటీ, మండల కమిటీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎంఎస్ఎం ఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావును పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరావును సాలువాతో సన్మానిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ, పార్టీ బలోపేతం దిశగా కొత్త కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంటా రవి, ప్రధాన కార్యదర్శి కోదండరాం, మండల పార్టీ అధ్యక్షులు ఘంటా పోలినాయుడు, ప్రధాన కార్యదర్శి అప్పలనాయుడు, మాత బుజ్జి, గాడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి పిజిఆర్ఎస్ రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లాలో వాయుగుండం ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారే అవకాశం ఉన్నందున, సోమవారం నిర్వహించాల్సిన పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చేవారం నుండి పీజీఆర్ఎస్ కార్యక్రమం యధావిధిగా జరుగుతుందని తెలిపారు. ప్రజలు వాతావరణ శాఖ సూచనలను గమనిస్తూ అవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు

ఏపీ గురుకుల పాఠశాల(బాలురు) పూర్వ విద్యార్థులు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన , ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో ఏపీ గురుకుల పాఠశాల(బాలురు) పూర్వ విద్యార్థులు తమ సొంత ఖర్చులతో స్కూలులో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆదివారం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు లు చేతులమీదుగా ప్రారంభించారు. పాఠశాల ప్రహరీ గేటును, పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహం, జవహర్లాల్ నెహ్రూ విగ్రహాల ఆవిష్కరణ, విద్యార్థులకు ఉపయోగపడే నూతన కంప్యూటర్లు, ఎలక్ట్రికల్ ఇన్వర్టర్లు, లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు కి కృతజ్ఞతలు తెలుపుతూ, పదిమందికి ఎలా సేవ చేయాలనే దానికి ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు తనకి ఆదర్శమని, వారు తమ సొంత కుటుంబ సభ్యులతో సమానమని అన్నారు. గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు చేస్తున్న ఈ అభివృద్ధి పనులు మన ప్రాంతానికే కాకుండా దేశానికే ఒక ఆదర్శమని కొనియాడారు. తమ సొంత నిధులతో స్కూలును అభివృద్ధి చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, వారు ఇలా చేస్తున్నారని తనకి తెలిసి ఉంటే, రెసిడెన్షియల్ స్కూలుకు బదులు ఇంకేదైనా స్కూలును తాను దత్తత తీసుకునేవాడిని చమత్కరించారు.. ఏదిఏమైనా తమ పూర్వీకులు దానం చేసిన ఈ స్థలంలో ఉన్న స్కూలును ప్రభుత్వ నిధులతో (ఇప్పటికే రూ4.5 కోట్ల ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని గుర్తుచేస్తూ) అభివృద్ధి చేసి, మన రాష్ట్రంలోని ఆదర్శ రెసిడెన్షియల్ పాఠశాలగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు చేస్తున్న ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందని, వారు చేస్తున్న అభివృద్ధికి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే బేబీనాయన ఈ స్కూలును దత్తత తీసుకున్న విషయం తెలిసి చాలా సంతోష పడ్డానని, ప్రభుత్వం నుంచి పాఠశాల అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో తన పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, తద్వారా విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం, రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యే బేబీనాయన ని, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు ని ఘనంగా సత్కరించగా, పలువురు పూర్వ విద్యార్థులు స్పాన్సర్ చేసిన స్పోర్ట్స్ కిట్లను, పుస్తకాలను ఆవిష్కరించారు.

జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌కై ఎంపికైన సత్య డిగ్రీ కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాకు గర్వకారణంగా, సత్య డిగ్రీ & పీజీ కళాశాల తొలి బి.ఎస్.సి విద్యార్థిని రేణుక 2025 సంవత్సరానికి నిర్వహించిన 42వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో మూడు బంగారు పతకాలు సాధించి ఘనత సాధించింది. తన అద్భుత ప్రతిభతో ఆమె జాతీయ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి బెంగళూరులో అక్టోబర్ 30 నుండి జరగబోయే పోటీలకు ఎంపికైంది.సత్య గ్రూప్ కార్యదర్శి & ప్రతినిధి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు డా. బొత్స ఝాన్సీ లక్ష్మి రేణుకను అభినందిస్తూ, జాతీయ స్థాయిలో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. రేణుక విజయం సత్య విద్యార్థులలో ఉన్న క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి ప్రతీక" అని ఆమె పేర్కొన్నారు.సత్య డిగ్రీ & పీజీ కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు రేణుక విజయంపై ఆనందం వ్యక్తం చేసి, జాతీయ స్థాయిలో ఆమె విజయపథంలో ముందుకుసాగాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఎటువంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

- పూరి గుడిసెల వాసులను సురక్షిత ప్రాంతానికి తరలించారు
- ప్రాణ ఆస్తి నష్టం లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలి
- కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో తుఫాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి విపత్తునైనా ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్లో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచి, పూరి గుడిసెలలో నివసించే ప్రజలను తుఫాను కు ముందుగానే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది తమ పరిధిలోనే ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని, సచివాలయాలలో అత్యవసర ఫోన్ నెంబర్లను ప్రకటించాలని ఆదేశించారు. ప్రజలు ప్రవాహాలను దాటకూడదని, అవసరమైతే ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. రహదారుల శాఖ జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులతో సమన్వయం చేసుకొని రహదారులు క్లియర్ చేయటానికి అవసరమైన పరికరాలు, యంత్రాలు, వాహనాలతో సిద్ధంగా ఉండాలన్నారు. జలాశయాలు, చెరువులలో ఇన్ఫ్లో - అవుట్ ఫ్లోను పర్యవేక్షిస్తూ, ఓవర్ ఫ్లో నివారణ చర్యలు తీసుకోవాలని, చెరువులలో నీటి సామర్థ్యం పెరిగితే దానిని బయటకు పంపే చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్, మునిసిపల్, పంచాయతీరాజ్ శాఖలు రక్షిత త్రాగునీటి సరఫరాకు సిద్ధంగా ఉండాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఇ-క్రాప్ నమోదు పూర్తి చేసి, పంట నష్టానికి కాంపెన్సేషన్ అందించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా శాఖ వసతి గృహాలలో విద్యార్థులను సురక్షితంగా ఉంచాలని, స్థానిక పరిస్థితులను బట్టి అవసరమైతే సెలవులు ప్రకటించాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ సరఫరా అంతరాయాలు తక్షణమే పరిష్కరించే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని అధికార విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పాడి రైతుల సంక్షేమానికి విశాఖ డెయిరీ కృషి

ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి

విశాలాంధ్ర-వేపాడ : ఉత్తరాంధ్ర పాడి రైతుల సంక్షేమానికి విశాఖ పాల డైరీ నిరంతరం కృషి చేస్తుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. మండలంలోని బల్లంకి గ్రామంలో గల పాడి రైతులకు తీయించిన 15 త్రాగునీటి బోరు బావులను విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ తో కలిసి ఆమె ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్గీయ కీర్తి శేషులు ఆడారి తులసీ రావు కృషితో ఏర్పాటైన విశాఖ డెయిరీ ఉత్తరాంధ్ర జిల్లాల పాడి రైతుల అభివృద్ధికి నిరంతరం సేవలందిస్తూనే ఉందన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రస్తుత చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ రైతుల అవసరాలను గుర్తిస్తూ పాడి రైతుల సేవలో తరిస్తున్నారని కొనియాడారు. కాగా బల్లంకి గ్రామానికి సంబంధించి పాడి రైతుల అవసరార్థం పాల సంఘం అధ్యక్షులు దేగల ఈశ్వరరావు సంఘం సభ్యులు తీర్మానం మేరకు15 బోరు బావులను తీయించగా అందులో బోరు బావి తీయించడానికి రూ.50వేలు ఖర్చు అవ్వగా అందులో పాల సంఘం నుండి 50 శాతం,రైతు వాటాగా 50 శాతం,విశాఖ డెయిరీ నుండి బోరు బావికి అవసరమగు సామగ్రి హెడ్ వంటి పరికరాలను అమర్చి పాడి రైతుల పాడి పశువులకు అవసరమైన త్రాగునీరు అందించేందుకు ఏర్పాటు చేశారు.అలాగే మరింత పాడి అభివృద్ధి దిశగా రైతులు పాడి పశువుల అభివృద్ధికి బోరు బావులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ముందుగా కీర్తిశేషులు ఆడారి తులసీరావు చిత్రపటానికి పూలమాలేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అలాగే శాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ కి కోళ్ళ లలిత కుమారికి పూల మాలలు వేసి దుస్సాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ కోళ్ళ కాటమయ్య, విశాఖ డెయిరీ జి.ఎం ప్రసాద్ రావు, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు,ఉపాధ్యక్షులు పోతల వేంకట రమణ, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి,మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి,ఎంపీటీసీ గొంప తులసి, బల్లంకి మాజీ సర్పంచ్ గోర్లే నాగరాజు,ఉపసర్పంచ్ పల్లి ధనుంజయ్, అధ్యక్షులు పోతల వెంకటరమణ,బలంకి పాల సంఘం సభ్యులు పాడి రైతులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-డెంకాడ: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు నెల్లిమర్ల మాజీ శాసనసభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి వైస్ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నింటి తమ్మి నాయుడు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారంనెల్లిమర్ల నియోజవర్గం డెంకాడ మండలం చొల్లంగిపేట, ఢీకొల్లం, గుణుపూరు పేట గ్రామాల్లో పర్యటన చేయడం జరిగింది ఈ సందర్భంగా యువకులకు ప్రైవేటీకరణ వల్ల జరగబోయే నష్టాలను వారికి వివరిస్తూ మెడికల్ కాలేజీ ల వలన ప్రతి పేద విద్యార్థి వైద్యరంగంలో ముందుకు దూసుకు వెళతారని ఇందుకు మద్దతుగాఈ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రతినిధి బదుకొండ చిన్న జిల్లా కార్యవర్గ సభ్యులు లంక లక్ష్మణరావు బూత్ కమిటీ అధ్యక్షులు సారిక గౌరీ శంకర్ ఎంపిటిసి పొంతపల్లి జగన్నాథరావు,చొల్లంగి పేట మాజీ సర్పంచ్ తొత్తడి శ్రీను నాగేశ్వరరావు కృష్ణంరాజు, గుణుపూరుపేట సర్పంచ్ పైల ముత్యాలరావు ఎంపీటీసీ బదుకొండ రామునాయుడు పైల రాము నాయుడు బదుకొండ శంకర్ ప్రసాద్ మరియు ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైసీపి మండల కార్యదర్శులుగా సారికి, రాగోలు



విశాలాంధ్ర-గుర్ల: మండలంలో కొండగండ్రేడు గ్రామానికి చెందిన సర్పంచ్ సారికి గోవింద్, పకీరికిట్టలి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు రాగోలు నాగేశ్వరరావు లును వైసీపి మండల కార్యదర్శులుగా నియమితలయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నియమించిన పెద్దలు శాసనమండల ప్రతివక్ష నాయకులు మాజీ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ, విజయనగరం జిల్లా ప్రజాపరిషత్ చైర్మన, వైసీర్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనువాసురావు (చిన్నశ్రీను)విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లన చంద్రశేఖర్, మండల పార్టీ పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

నేడు తెరవనున్న తాటిపూడి జలాశయం రెండవ గేటు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తాటిపూడి జలాశయం రెండవ గేటును సోమవారం తెరిచి నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు విజయనగరం జిల్లా జల వనరుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.తాటిపూడి జలాశయం గరిష్ట నీటి మట్టం 297.00 అడుగులు కాగా, ప్రస్తుతం తాటిపూడి జలాశయం నీటి మట్టం 295.80 అడుగులు గా వున్నది, ప్రస్తుతం జలాశయం లోనకి వస్తున్న వరద నీరు(ఇన్ఫ్లో) సుమారు 3675 క్యూసెక్కులు గా వున్నవి. స్పిల్ వే గేట్ ను తెరచి గోస్తనీ నది లోకి ప్రస్తుతానికి సుమారు 4257 క్యూసెక్కులు వరద నీరు విడిచిపెట్టడం జరిగింది. "మో%శీ%థ తుఫాన్" హెచ్చరికల నేపథ్యంలో సోమవారం రెండవ గేటు కూడా తెరిచి ఔట్ఫ్లో ను ఇంకా పెంచుట జరుగునని, గోస్తని నది పరివాహక అలాగే వరద ప్రభావిత ప్రాంతాలకు సమాచారం అందజేయాలని తెలిపారు

కలెక్టరేట్‌లో ప్రత్యేక డిజాస్టర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు



విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలో తుఫాను పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టరేట్‌లో 10 శాఖల సమన్వయం తో ప్రత్యేక డిజాస్టర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు. ఈ కంట్రోల్ రూమ్ ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేసి, తక్షణ సహాయక చర్యలు చేపట్టనున్నారు. డిపిఎం రాజేశ్వరి, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ మురళి ఇన్‌ఛార్జులుగా రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, పశుసంవర్ధక, మునిసిపల్, ఆర్ అండ్ బి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, హెల్త్, ఏపీ ఈపీడీసీఎల్ శాఖల సిబ్బందితో కూడిన ఈ కంట్రోల్ రూమ్ తుఫాన్ ప్రభావం తగ్గే వరకు 24 గంటలు కార్యకలాపాలు కొనసాగిస్తుంది. జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తిన వెంటనే ఈ కంట్రోల్ రూమ్ ద్వారా సమన్వయం జరగనుంది. ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ఉండేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా ప్లానింగ్ సెక్రటరీస్ టెక్నికల్ అసోసియేషన్ ఎన్నిక

విశాలాంధ్ర -విజయనగరం: ఉమ్మడి విజయనగరం జిల్లాలోని వార్డు ప్లానింగ్ సెక్రటరీస్ తో 2023 లో ఏర్పడిన ప్లానింగ్ సెక్రటరీస్ టెక్నికల్ అసోసియేషన్ అసోసియేషన్ యొక్క సాధారణ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. సదరు సమావేశంలో నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. ప్రెసిడెంట్ గా పి. శ్రీకాంత్ (విజయనగరం)
జనరల్ సెక్రటరీ గా ఎం. రాజేష్ (బొబ్బిలి)
మహిళా ప్రెసిడెంట్ గా వై. ప్రియాంక (సాలూరు)
ట్రేజరర్ గా వి.మణికంఠ (విజయనగరం)
వైస్ ప్రెసిడెంట్ గా జి. అశోక్ కుమార్ (నెల్లిమర్ల)
నుండి ఎన్నికయ్యారు.

బాడాంలో శ్రీ సత్య సాయి అమృత కలశ వితరణ

విశాలాంధ్ర-మెరకముడిదాం:మండలంలోకొండలావేరు పంచాయతీ మధుర గ్రామం బాడాం లో ఆదివారం శ్రీ సత్య సాయి అమృత కలశ యజ్ఞంలో భాగంగా చుట్టుపక్కల గ్రామాల్లో పాటు బాడాంలో ఉన్న వారు కలుపుకొని 100 మంది పేద కుటుంబాలకు అమృత కలశలు వితరణ చేశారు.అందులో 10 కేజీలు బియ్యంతో పాటు నెలరోజులకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. శ్రీ సత్య సాయి సేవా సమితి వారు ""సేవను మించిన సాధన లేదు"" అనే నినాదంతో పాటు దయగల హృదయమే దైవ మందిరం అని భావించి బాడాం గ్రామస్తులు సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. శ్రీ సత్య సాయిసేవా సమితి సభ్యులు తెలిపారు.

మోంథా తుఫాన్ కారణంగా గొల్లలములగాం చెరువుని సందర్శించిన తాసిల్దార్

విశాలాంధ్ర- చీపురుపల్లి: 28 అర్ధరాత్రి, లేదా 29 తెల్లవారుజామున ఆంధ్రప్రదేశ్ లో తీరం దాటనున్న మంతాలి తుఫాన్ ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా మండలంలోని గొల్లలములగాం గ్రామంలో గల పెద్ద చెరువును తాసిల్దార్ ధర్మరాజు పరిశీలించారు ఈ సంవత్సరం వచ్చే అన్ని తుఫానులలో బలమైన తుఫాన్ మంతా తుఫాన్ అని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు చీపురుపల్లి తహాశీల్దార్ ధర్మరాజు చీపురుపల్లి మండలం గొల్లలములగాం గ్రామంలో ఉన్న పెద్ద చెరువు ను పరిశీలించారు చెరువు గట్టు కు ఏవిధమైన ప్రమాదం ఉన్న వెంటనే తగు చర్యలు తీసుకుంటాం అని రాష్ట్ర ప్రభుత్వం తరుపున ములగాం ప్రజలకు తాసిల్దార్ హామీ ఇచ్చారు. మంతా తుఫాన్ కారణంగా ఏ విధమైన నష్టము జరగకుండా అతను చర్యలు తీసుకున్నామని ప్రజలు ఎటువంటి అపోహలకు ఓయ్ భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని తాసిల్దార్ అన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తహాశీల్దార్ తో పాటు లిగొల్లలములగాం టీడీపీ ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడులి తెలుగుదేశం పార్టీ నాయకులు లిగంట్యాడ సత్యనారాయణ అలమండ నరసింహామూర్తి గొర్లె కోటేశ్వరరావు గడే దుర్గారావు మత్స రాము నాయుడులి తదితరులు పాల్గొన్నారు

ఎన్ .వి .ఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో పాలవలస గ్రామములో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-గుర్ల:మండలంలో పాలవలస గ్రామంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉన్న హెల్పింగ్ హాండ్స్ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుమారు 50 మంది వరకు యువత హాజరయ్యారు అందులో 35 మంది ఉచితంగా రక్తాన్ని అందజేశారు. ప్రతి ఒక్కరికి సేవ చేయాల ఆలోచనతో యువత ముందుకు వచ్చారు.హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు ఈ మధ్య నిర్వహిస్తున్నారు.అదేవిధంగా విజయనగరం ఎన్ వి ఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. ముఖ్యంగా రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లు అని హెల్పింగ్ హాండ్స్ సభ్యులు, గ్రామ యువత అన్నారు.. యువత సహకారం ఉంటే మంచి కార్యక్రమం చేయొచ్చు అన్నారు ఈ కార్యక్రమానికి ఇంత స్పందన రావడం ఆనందంగా ఉందన్నారు.

రోలింగ్ ట్రోఫీ చదరంగ పోటీల్లో విజేత గా ఏ. పరమేష్

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్ :విజయనగరంలో జరిగిన రోలింగ్ ట్రోఫీ చదరంగ పోటీల్లో అండర్-15 విభాగంలో డాక్టర్ బీసెంట్ పాఠశాల విద్యార్థి ఏ. పరమేష్ మొదటి బహుమతిని గెలుచుకున్నాడు. గురజాడ పబ్లిక్ స్కూల్కు చెందిన అనురాగ్ విశ్వాస్ కె. ద్వితీయ బహుమతి సాధించగా, కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఏ. జిగ్నేష్, శ్రీమన్నారాయణ సాహు, కే. సోమనాథ్ వరుసగా 3, 4, 5 వ బహుమతులు పొందారు.మొత్తం 40 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలకు కే. వీ. జ్వాలాముఖి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.అదేవిధంగా, భారతదేశంలో మొట్టమొదటిసారిగా నిర్వహించిన చదరంగ పరీక్షల్లో సుమారు 45 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు. ఎగ్జామ్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను చెస్ అసోసియేషన్ ఆఫ్ విజయనగరం రోలింగ్ ట్రోఫీ బహుమతి ఉత్సవాల్లో 1, 2, 3 బహుమతులతో ఘనంగా సత్కరించనున్నారు. పాల్గొనేవారికి సర్టిఫికెట్లు కూడా ప్రదానం చేయబడినది.

సుఖీభవ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరైన వైసిపి మున్సిపల్ మేయర్



విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : ఆదివారం బాలాజీ జంక్షన్ జొన్న గుడ్డి వద్దనున్న రిలయన్స్ మాల్ పక్కన నూతనంగా సుఖీభవ హాస్పిటల్ ను నిర్మించారు. యాజమాన్య ఆహ్వానం మేరకు ప్రారంభోత్సవానికి హాజరైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ మేయర్ వెంబటపు విజయలక్ష్మి గారు, వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి కి ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు వైద్యపరమైన డిపార్ట్మెంట్లను, పరికరాలను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు హాస్పిటల్ యాజమాన్యాన్ని అభినందిస్తూ, ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆకాంక్షించారు.

పోలీసు కార్యాలయంలోని రేపటి 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసల్' రద్దు



– ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ :జిల్లా పోలీసు కార్యాలయంలో అక్టోబరు 27న నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' (పిజిఆర్ఎస్)ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ తెలిపారు.మొంథా" తుఫాను నేపథ్యంలో వాతావరణం ప్రతికూలంగా మారుతున్నందువలన అక్టోబర్ 27, సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టం' (పి.జి.ఆర్.ఎస్)ను రద్దు చేసినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. కావున, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, ఫిర్యాదుదారులు ఎవ్వరూ జిల్లా పోలీసు కార్యాలయంకు శ్రమపడి రావద్దని, ప్రజలందరూ గవర్నమెంట్ వారి సూచనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ విజ్ఞప్తి చేసారు.

ఏది మంచి ప్రభుత్వమో , ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా గ్రహించండి !

-కోటి సంతకాల మహా యజ్ఞంలో పాల్గొనండి, కూటమికి బుద్ధి చెప్పండి...

- వైసీపీ చీపురుపల్లి మండలం నాయకులు

విశాలాంధ్ర- చీపురుపల్లి : ఏది మంచి ప్రభుత్వము ఏది ప్రజల్ని ముంచే ప్రభుత్వము ఒక్కసారి ఆలోచించాలని చీపురుపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను కోరారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చీపురుపల్లి పట్టణం 4వ ఎంపిటిసి పరిధిలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు..చీపురుపల్లి పట్టణం 4వ ఎంపీటీసీ పరిధి వంగపల్లిపేటలో కోటి సంతకాల మహా యజ్ఞంలో పాల్గొనండి , కూటమికి బుద్ధి చెప్పండి అని నినాదాలు చేశారు.. వై. యస్. ఆర్. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా వంగపల్లి పేటలో ప్రజలు ఇంటి వద్దకు వెళ్లి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల వరాల నాయుడు, నియోజకవర్గం యువజన అధ్యక్షులు బెల్లా న వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి పతివాడ రాజారావు, స్థానిక ఎంపీటీసీ గెరిడి రామదాసు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకు లు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరించి ప్రజలకు అర్థమయ్యే లా కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ అరాచక విధానాన్ని వివరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏది మంచి ప్రభుత్వమో , ఏది ముంచే ప్రభుత్వమో ఇప్పటికైనా గ్రహించండి ప్రజలకు ఓటమి మోసపూరిత పనులను వివరించారు "పిల్లలకు జ్వరాలు వస్తే మాది బాధ్యత ఎలా అవుతుంది? నాకు కూడా జ్వరం వచ్చింది , దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారని" మంత్రి చెప్పడం ఈ ప్రభుత్వ తీరుకు , బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతుంది అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటివరకు 21 మంది గిరిజన విద్యార్థులు మృతి చెందారు , ఈ ఒక్క నెలలోనే వరుసగా ఆరుగురు విద్యార్థులు మృతి చెందారు అని వారు తెలిపారు..వచ్చకామెర్లకి , వైరల్ జ్వరాలకి చికిత్సలు అందించలేని ఇలాంటి చేతగాని ప్రభుత్వం ప్రజలకు అవసరమా అని ప్రజలను ప్రశ్నించారు.. వీరికి ఓటు వేసిన ప్రజలు సిగ్గుతో తలదించుకోవలసిన పరిస్థితి నెలకొన్నది అని అన్నారు. కరోనా వంటి ప్రపంచ విపత్తును , దాని వలన సంభవించిన ఆర్థిక నష్టాలను రెండేళ్లపాటు ఎదుర్కొని , మరొకవైపున నాడు నేడు తో బడులను , ఆసుపత్రులను అభివృద్ధి చేసి , వైద్య రంగంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 50 వేల మంది ఉద్యోగ నియామకాలను చేపట్టి , 17 మెడికల్ కాలేజీలకు అనుమతులు తెచ్చి , అందులో ఏడింటిని పూర్తి చేసి , ఆరోగ్యశ్రీ పరిధిని పెంచి.. కరోనా వంటి చికిత్సలను సైతం ఆరోగ్యశ్రీ పరిధిలోనికి తెచ్చి ప్రజలను కన్నబిడ్డల వలె కాపాడుకుంది నాటి జగన్ ప్రభుత్వం కొనియాడారు.ఇప్పుడు... మీడియా మాయ , సినీ మాయ , ప్రజల అమాయకత్వం , ఈవీఎంల సహకారం తో ఏర్పడిన కూటమి ప్రభుత్వం... మొన్నటికి మొన్న బుడమేరు వరద సమయంలో చేతులు ఎత్తేసింది అన్నారు. , పచ్చకామెర్లకు , జ్వరాలకు చికిత్సలు అందించలేక.. కూటమి ప్రభుత్వం చేతులు ఎత్తేసింది అన్నారు..అంతటితో ఆగక ఆరోగ్యశ్రీని ఆపేసి , మెడికల్ కాలేజీలను సైతం ప్రైవేటుకు అప్పగిస్తూ , పేద మధ్యతరగతి ప్రజలకు వైద్య విద్యను , వైద్యాన్ని దూరం చేస్తుంది ఈ కార్పొరేట్ కూటమి ప్రభుత్వమే అని ఎద్దేవా చేశారు.కోటి సంతకాల మహా యజ్ఞంలో పాల్గొని కూటమి ప్రభుత్వానికి నేతలకు బుద్ధి చెప్పాలి అని అన్నారుఈ కార్యక్రమంలో నాయకులతోపాటు స్కూల్ కమిటీ చైర్మన్ గవిడి సురేష్,వేంపడాపు నీలకంఠం, బోడసింగి రామారావు, రెడ్డి లక్షుంనాయుడు, పాండ్రంకి వాసు, ఎంపీటీసీ ప్రతినిధి ముళ్ళు పైడిరాజు, కొమ్ము చిరంజీవి, వార్డు మెంబర్లు మీసాల పోలీసు, కర్ణపు అది, యల్లాంటి శివా, మీసాల సీతారాం, ఇప్పిలి తిరుమల, ప్రభాత్ కుమార్, యమ్. కృష్ణ, గెరిడి రామారావు, వెంకీ, రాము తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులో విశాఖ డెయిరీ పాల ఉత్పత్తులు

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద కుమార్

విశాలాంధ్ర - వేపాడ : విశాఖ డెయిరీ పాల ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాలను పాల ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నూతన కంటైనర్ పార్లర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన వేపాడ పాల కేంద్రం ఆవరణలో విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన కంటైనర్ పార్లర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం స్థానిక ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి,డెయిరీ డైరెక్టర్ కోళ్ళ కాటమయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల నుండి సేకరించిన పాల ద్వారా విశాఖ డెయిరీలో ఉత్పత్తి అయ్యే ఉత్పత్తులయిన పాల ప్యాకెట్లు,ఐస్ క్రీమ్, పెరుగు, మజ్జిగ, ప్యాకెట్లు, కోవా పన్నీరు తదితర ఉత్పత్తులను గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువయ్యేందుకు ఈ పార్లర్ ద్వారా గ్రామాల్లో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లో ఫంక్షన్ లకు పండగలకు అవసరమైనచో కంటైనర్ పార్లర్ నుండి సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాలుసద్వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి,మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి,ఎంపీటీసీ గొంప తులసి,పాల సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి దేముడు బాబు,టిడిపి నాయకులు నిరుద్యోగి దాలినాయుడు మాస్టారు, వేచలవు జగ్గు బాబు,గోగాడ జగన్నాధం నాయుడు, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, నిరుజోగి బంగారు నాయుడు, భోజంకి లక్షణ్ రావు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం అన్యాయం

సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు

విశాలాంధ్ర -వేపాడ: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అత్యంత దుర్మార్గమైన ఆలోచనని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు అన్నారు. మండలంలోని గుడివాడ, ఆకుల సీతంపేట, ఆతవ గ్రామాల్లో ఆదివారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే పేద మధ్యతరగతి ప్రజలకు అన్యాయంజరుగుతుందన్నారు. కావున ఇలాంటి దుర్మార్గమైన చర్యలు సమంజసం కాదని తక్షణమే ఆ ధర్మార్గమైన ఆలోచనవిరమింపజేయాలని,అందుకు వ్యతిరేకంగా గ్రామాల్లో సంతకాలు సేకరణ చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, గుడివాడ,ఆతవ, సర్పంచ్ లు మిడతాన గోపి,గోంప వేమనరావు,వైసీపీ నాయకులు బూసరి సింహాచలం నాయుడు, నాగిరెడ్డి శివ సత్యం నాయుడు,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

టెట్ తో ..తీవ్ర ఆందోళనలో ప్రభుత్వ ఉపాధ్యాయులు

-రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలి

-ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జేసీ రాజు డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి : 2011 కు ముందునియమింపబడి సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) నిర్వహించే విషయం పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి టెట్ నుండి మినహాయింపు నివ్వాలని ఎపిటీఎఫ్ డిమాండ్ చేస్తున్నదని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు అన్నారు. ఆదివారం ఏ పి టి ఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఇచ్చిన టెట్ ప్రకటనతో సర్వీస్ లో ఉన్న అన్ని యాజమాన్యాల ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళన,వత్తిడి లో ఉన్నారన్నారు. టెట్ పై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు పై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని తద్వారా సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకుటెట్ నుండి మినహాయించే అభ్యర్థనను పరిశీలించాలన్నారు.ఇన్ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులుఅప్పటి ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్హతలు, పరీక్షలు రాసి డి ఎస్ సి ద్వారా నియమింపబడ్డారని షుమారుగా 25,30 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి ఇప్పుడు టెట్ పాస్ తప్పని సరి చేయటం ఉపాధ్యాయ వృత్తిని అగౌరపరిచేలాఉందన్నారు.5 సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీస్ ఉన్న వారందరు టెట్ పాస్ కావాలనటం, పదోన్నతి కి టెట్ పాస్ అవటం అనేది తప్పని సరి చేయటం ,రెండు సంవత్సరాల్లో టెట్ ఉత్తీర్ణత కాలేక పోతే తప్పని సరి పదవి విరమణ చేయాలనటం ఎంతవరకు న్యాయంఅన్నారు ఇవేమీ ఆలోచించకుండా ప్రభుత్వం టెట్ ప్రకటన ఇవ్వటంతో ఉపాధ్యాయులను మరెంత ఆందోళనకు గురిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల పక్షాన ప్రభుత్వం చర్యలు తీసుకొని రివ్యూ పిటిషన్ వేసి ,ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు నిచ్చేలా పరిశీలించాలని ఆయన కోరారువారితో పాటు ఎపిటీఎఫ్ సభ్యులు చిన్నా రావు, జి సిహెచ్ జి శర్మ ,యుగంధర్, కృష్ణ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మోంథా తుఫాన్ నేపథ్యంలో అధికారులతో మాట్లాడిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర -విజయనగరం:మొంథా తుఫాన్ తీవ్ర రూపం దాల్చి, ఏపీ తీర ప్రాంతంపై విరుచుకుపడే ప్రమాదం ఉన్న నేపథ్యంలోఅప్రమత్తంగా వ్యవహరించాలని విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల కలెక్టర్లు, విద్యుత్, రెవిన్యూ, హెల్త్, అగ్రికల్చర్, ఫిషరీస్ శాఖల అధికారులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. రైతులు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ, ఎన్డీయే కూటమి కార్యకర్తలు, నాయకులు విపత్తు సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధమైందని, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. తుపాను దృష్ట్యా విద్యుత్ ఉద్యోగులు అంతా అప్రమత్తంగా ఉండాలి, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళాలని ఆదేశించారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు సమాచారాన్ని వీలైనంత వేగంగా చేరవేయాలని మంత్రి ఆదేశించారు. ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్లను వినియోగించుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు . టోల్ ఫ్రీ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను, ఎన్డియే పార్టీల కార్యకర్తలను, నాయకులను కోరారు.

ఉత్తరాంధ్ర జానపద గురువులకు ఘన సత్కారాలు

విశాలాంధ్ర -విజయనగరంఫోర్ట్: పట్టణంలోని గిడుగు రామమూర్తి తెలుగు భాష జానపద కళాపీఠం 20 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం గురజాడ స్వగ్రుహం నుండి కోటకూడలి వరకు జానపద కళాకారులు, రచయితలతో కలిసి భవ్యంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జి.వి. శ్రీనివాస్, జి.ఎస్. చలం, సాహితీ స్రవంతి సభ్యురాలు చీకటి చంద్రిక, కళాకారులు చింతా నాగేశ్వరరావు, కామేశ్వరరావు, ఎస్.కె. భాషతో పాటు మహిళా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. జానపద కళల వర్ధిల్లాలి అని నాదాలు చేశారు.తరువాత గురజాడ గ్రుహంలో జరిగిన సభలో, కళాపీఠం వ్యవస్థాపకుడు బద్రి కూర్మారావు, మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రాచార్యులు డా. గంటా జనార్ధన నాయుడు, విశాఖపట్నానికి చెందిన డా. పాలూరి శంకరరావులు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, అంతరించిపోతున్న జానపద కళారూపాలకు జీవం పోయే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కళాకారులను గౌరవించడం ద్వారా కళలను కాపాడుకోవచ్చుని అభిప్రాయపడ్డారు.కళాపీఠంవ్యవస్థాపకుడుక ూర్మారావు మాట్లాడుతూ, గత 20 ఏళ్లుగా పళాసలోని రంగోయి గ్రామంలో స్థాపించిన కళాపీఠం ద్వారా ఉత్తరాంధ్రజానపద కళల సంరక్షణకుకృషిచేస్తున్నామనితెలిపారు.అంత ర్జాతీయ వేదికలపై ఉత్తరాంధ్ర జానపద కళలకు గుర్తింపు తెచ్చిన మలేషియాలో చెక్క భజన ప్రదర్శించిన మత్స తవిటి నాయుడు, జపాన్ సాంస్కృతిక వేదికపై తప్పెట గుళ్ల ప్రదర్శన చేసిన నీలబోని సత్యం వంటి జానపద గురువులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పలువురు రచయితలు, కళాకారులు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వర్ష విపత్తుల సమయంలో పశువుల సంరక్షణకు రైతులు అప్రమత్తంగా ఉండాలి

పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి

విశాలాంధ్ర -వేపాడ : మొంథా తుఫాను ప్రభావంతో రానున్న వర్షాల నేపథ్యంలో రైతులు, పశుపోషకులు, మేకలు మరియు గొర్రెల కాపరులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి విజ్ఞప్తి చేశారు.వర్ష విపత్తుల సమయంలో పశువుల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆమె సూచించారు.పశువుల కోసం ఎత్తైన ప్రదేశాల్లో సురక్షితమైన షెల్టర్లను ఏర్పాటుచేసుకోవాలని, శుభ్రమైన మేత, నీరు,అందుబాటులో ఉంచాలని చెప్పారు.ప్రాంతీయ వరద హెచ్చరిక వ్యవస్థ గురించి రైతులు అవగాహన కలిగి ఉండాలని, వరదలు వచ్చినప్పుడు పశువులను తక్షణం సురక్షిత ప్రదేశాలకు తరలించాలన్నారు.మేకలు, గొర్రెలను వాగులు, నదీ తీరప్రాంతాల వంటి వరద ప్రభావిత ప్రాంతాలకు తీసుకువెళ్లరాదని డాక్టర్గాయత్రిహెచ్చరించారు.ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు పశువులను చెట్ల క్రింద కాకుండా షెడ్లలో ఉంచాలని, పిడుగుపాటుకు గురైన పశువులకు వెంటనే పశువైద్యుని సహాయం అందించాలని సూచించారు. రైతులు,కూలీలు కూడా చెట్ల క్రింద ఆశ్రయం,పొందరాదని, మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసి దూరంగా ఉంచాలని చెప్పారు.విద్యుత్ స్తంభాలు, తీగలు, నీటి వనరులకు దూరంగా ఉండడం, పశువులను గుంపులుగా కాకుండా విడివిడిగా ఉంచడం వంటి చర్యలు కూడా పశు సంపద రక్షణకు అవసరమని ఆమె సూచించారు.

అధిక వర్షాల ప్రభావంతో ముందస్తు చర్యలు ప్రారంభం

విశాలాంధ్ర- తెర్లాం: మండలం లో నందిగాం గ్రామంలో అధిక వర్షాలు పడే అవాకాశం ఉన్నందున ముందస్తు చర్యలు భాగంగా తాసిల్దార్ హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు నందిగాం ఊరిలో కాలువకి అడ్డుగా ఉన్న చెదను మరియు పెద్దపెద్ద వరువులను

తీయడం జరిగినది.అదే విధం గా పెద్దగెడ్డ గేట్లు ఎత్తడం వలన వేగవతి నదిలో నీటిమట్టం పెరిగి ఉన్నందున మరియు సాలూరు, పాచిపెంట మండలం లో అధికంగా వర్షం పడటం వలన తెర్లాం మండలంలో ఉన్న కుసుమురు నందబలగ గ్రామం లో తహసిల్దార్ ఆదేశాల మేరకు నది దగ్గర దిగే ప్రదేశాల్లో ఎవరు కూడా వెళ్లకుండా ఉండడానికి వి ఆర్ ఏ మరియు క్లాప్ మిత్ర వాళ్ళని ఉంచడం జరిగినది అని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

తుఫానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర - బొబ్బిలి : ఈ నెల 27 నుండి 29 వరకు రానున్న తుఫాన్ వలన ప్రజలకు ఎటువంటి ఆస్తి నష్టం పంట నష్టం ప్రాణ నష్టం జరగకుండా సంబంధిత శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు ఆదేశించారు. అందులో భాగంగానే ఆదివారం రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు తహాశీల్దార్ ఎం శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొల్లి రామ్ కుమార్, పట్టణ సీఐ సతీష్ కుమార్ సిబ్బంది పలు ప్రాంతాలను పరిశీలన చేశారు. పారాది బ్రిడ్జి వద్ద వరద నీరు ప్రవాహాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు రాంబద్రపురం తహాశీల్దార్ తో మాట్లాడి విజయనగరం నుండి వచ్చే వాహనాలను బాడింగి మీదగా ట్రాఫిక్ మళ్లించాలని ఆదేశించారు. పార్వతీపురం నుండి రాంబద్రపురం వైపు వెళ్లే వాహనాలు పార్వతిపురం ఖడ్గవలస వద్ద ట్రాఫిక్ మళ్లించాలని పార్వతిపురం సబ్ కలెక్టర్ వారికి, తాసిల్దారు వారికి ఆదేశాలు జారీ చేశారు. బొబ్బిలి తహాశీల్దార్ ఎం శ్రీను మాట్లాడుతూ రేపు జరగబోయే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక సోమవారం తుఫాను కారణంగా రద్దయిందని ప్రజలు సహకరించాలని కోరారు. తుఫాన్ లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ సిబ్బంది, సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా యంఎస్.యం.ఇ కొరకు ప్రభుత్వం నిర్ణయం ఎలా తీసుకుంటుంది ?

విశాలాంధ్ర -శృంగవరపుకోట: 18సంవత్సంాల క్రితం జిందాల్ అల్యూమినియం ప్రైవేట్ లిమిటెడ్ కోసం తీసుకున్న భూమిని, భూమి కోల్పోయిన నిర్వాసితుల అనుమతి లేకుండా యంఎస్.యం.ఇ ల కోసం ఎలా భూమిని బదలాయిస్తారని జిందాల్ నిర్వాసితులు అభ్యంతరం వ్యక్తం చేశారు . ఆదివారం బొడ్డవర లో జరుగుతున్న నిర్వాసితుల ఆందోళనలో నిర్వాసితులు మాట్లాడుతూ కంపెనీ కడతానని ఆ రోజు మా వద్ద తీసుకున్న భూమిని ఎటువంటి కంపెనీ కట్టనందున తిరిగి మాకు వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి యంఎస్.యం.ఇ లు కట్టే ఆలోచన ఉంటే నిర్వాసితుల భూమి తిరిగి నిర్వాసితులకు ఇచ్చి మరలా నిర్వాసితుల నుండి ఇప్పుడున్న రేట్ల ప్రకారం భూమి సేకరించి వారికి నష్టపరిహారం ఇస్తే కానీ అంగీకరించేది లేదని హెచ్చరించారు. ఇప్పుడు ఉన్న రేట్ల ప్రకారం నష్టపరిహారం ఇచ్చిన తర్వాతే ఎంఎస్ఎంఇ ల ఆలోచన చేయాలి అని, అంతవరకు జిందాల్ కోసం సేకరించిన భూమి చట్టం ప్రకారం నిర్వాసితులకే దక్కుతుంది అన్నారు.కనుక తమ భూమి తమకి ఇచ్చేవరకు అంగీకరించేది లేదని హెచ్చరించారు.తమ కి న్యాయం జరిగే వరకూ నిరసన దీక్షలు కొనసాగుతాయి అని, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాం అని అన్నారు.

తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుర్ల: తుఫాన్ కారణంగా ఈ రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ పి. ఆదిలక్ష్మి సూచించారు. గ్రామాల్లో ప్రచారం చేయాలని వీఆర్వోలను ఆదేశించామన్నారు.

మోంతా తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం :మంతా తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. నగరంలో ఏర్పాటుచేసిన రెండు పునరావాస కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు. మయూరి జంక్షన్ సమీపంలో ఉన్న లార్డ్ కేచనరీ పాఠశాలను, మంగళ వీధిలో ఉన్న పాఠశాలను పునరావస కేంద్రాలుగా ఏర్పాటు చేసామని చెప్పారు. వాటిని ఈరోజు సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశామన్నారు. ముఖ్యంగా ఆయా ప్రాంతాలలో పారిశుధ్య పనితీరు సక్రమంగా ఉండాలని చెప్పారు. అలాగే పునరావాస కేంద్రానికి చేరుకున్న ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ఆయా పాఠశాలలో పునరావస కేంద్రాలకు అవసరమైన అన్ని వనరులను సమకూర్చాలని చెప్పారు. ప్రజలు కూడా మంతా తుఫాను బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీ వృక్షాలు, శిథిల భవనాలు, విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, తీగలు, స్తంభాలను తాకడం గానీ, ఆయా ప్రదేశాలలో ఉండడం గానీ చేయరాదన్నారు. మంతా తుఫాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సిబ్బందికి ఆదేశించామన్నారు.

మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు కార్యక్రమం వేగవంతం చేయాలి

వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక బొడ్డేడ ప్రసాద్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ప్రజా ఉద్యమం కోటి సంతకాలు కార్యక్రమాని గ్రామాల్లో వేగవంతం పూర్తిచేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్యనాయుడు,మాజీ జడ్పీటీసీ మళ్ల సంజీవరావు,మండల యువజన విభాగం అధ్యక్షులు బొడ్డేడ లిల్లీ,మూలపేట గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు,వైసీపీ నాయకులు ఆడారి కాశీబాబు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

అలమండ లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

విశాలాంధ్ర - జామి: మండలంలోని అలమండ లో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రవేటికరణ ను వ్యతిరేకిస్తూ వైస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం-విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కడుబండి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రవి కుమార్, జడ్పీటీసీ గొర్లి సరయు , సూరి బాబు రాజు , నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు చందులూరు ఎంపీటీసీ యడ్ల కిషోర్ , బండారు వెంకటరావు , కిలారి సూర్యారావు , అలమండ గ్రామ వైఎస్ఆర్ సీపీ నాయకులు, జామి మండల సర్పంచులు, ఎంపీటీసీ లు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి పాఠశాలలకు మూడు రోజులు సెలవులు

జిల్లా విద్యాశాఖ అధికారి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాంథా తుఫాన్ తీవ్ర రూపం దాల్చే ప్రమాదం ఉన్నందున జిల్లా కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్, పాఠశాలలకు సోమవారం నుండి బుధవారం వరకు సెలవులు ప్రకటిస్తున్నామని, జిల్లా విద్యాశాఖ అధికారి యు మాణిక్యం నాయుడు తెలిపారు. ఎట్టి పరిస్థితిలో విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. తీవ్రమైన గాలులు వేసే అవకాశం ఉన్నందున విద్యార్థులు చెట్లు, ఫ్ల కార్డు బోర్డులు తదితర ప్రాంతాల్లో ఉండకూడదన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు కచ్చితంగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మూడు రోజులు సెలవు ఇవ్వాలన్నారు.

తుఫాను పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-రాజాం: మోంథా' తుఫాన్ అక్టోబర్ 28న సాయంత్రం లేదా రాత్రికి కాకినాడ సమీపంలో, మచిలీపట్నం కలింగపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనా వేసినందున తుఫాన్ తీరం దాటి సమయంలో గంటకు 90-100 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున జిల్లా కలెక్టర్, విజయనగరం వారి ఈ క్రింద అంశములు పై హెచ్చరికలు మరియు అప్రమత్తత గురించి ఆదేశాలు జారీ చేసియున్నారు. మత్స్యకారులు అక్టోబర్ 25 నుంచి 28 వరకు సముద్రంలోకి వేటకు వెళ్లరాదని ఆదేశించియున్నారు. ప్రజలు అందరూ కూడా అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా ఎటువంటి దూర ప్రయాణాలు చేయరాదని తెలిపియున్నారు. కార్తీక స్నానాలు చేయదానికి ప్రజలు ఎవరు కూడా నదులు, చెరువులు మరియు కాలువాలు వద్దకు వెళ్లరాదని తెలిపియున్నారు. ప్రజలు అందరు కూడా సురక్షిత ప్రాంతాలలో నివాసం ఉండాలని తెలిపియున్నారు.

ఎనిమిది లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రహదారికి శంకుస్థాపన

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం జి అగ్రహారం నందు గల శ్మశాన వాటికలో సీసీ రహదారి నిర్మాణమునకు కోటమ నాయకులు ఆదివారం శంకుస్థాపన చేపట్టారు. ఎంతోకాలంగా అభివృద్ధికి నోచుకోని శ్మశాన వాటికలో సిసి రహదారి నిర్మాణమునకు రూ.8 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరు చేసినట్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామ నాయుడు తెలిపారు.. చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు స్మశాన వాటికి లో సిసి రోడ్డు నిర్మాణమునకు 800000 రూపాయలు మంజూరు చేయడం జరిగినదని రౌతు తెలిపారు.. ఈ మేరకు స్థానిక కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు చీపురుపల్లి నియోజ కవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ విసినిగిరి శ్రీనివాస రావు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ గవిడి నాగ రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రౌతు నారాయణ రావు తెలుగుదేశం పార్టీ వైస్ టౌన్ పార్టీ ప్రెసిడెంట్ వెంపడాపు లక్ష్మము నాయుడు కోసిరెడ్డి రమణ తెలుగుదేశం పార్టీ కోశాధికారి రౌతు షణ్ముఖ రావు మండల సూర్యనారాయణ, మండల ఆదినారాయణ యల్లాంటి లక్ష్మణ రావు యల్లంటి సూర్య రావు రౌతు రాము పతివాడ శ్రీను మండల చంద్ర కడగల రామా రావు డోలా నాగ రాజు, శంకరాపు సూర్య రావు, గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు. ..

పిపిపి విధానంపై దుష్ప్రచారం చేస్తున్న వైకాపా

బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పి పి పి విధానం పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ అన్నారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పిపిపి విధానంలో మెడికల్ కళాశాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని, ఈ విధానంపై వైఎస్సార్సీపీ అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు.ప్రైవేటీకరణకి, పీపీపీ విధానానికి తేడా తెలుసుకుని వైసీపీ నాయకులు మాట్లాడాలన్నారు. ప్రైవేటీకరణ, పీపీపీ విధానం మధ్య తేడా తెలియక వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రభుత్వం భాగస్వామ్యంగా ఉండే పీపీపీ మోడల్‌ను ప్రైవేటీకరణతో మేళవించడం వైసీపీ అజ్ఞానం, రాజకీయ నాటకమని తెలిపారు పి పి పి విధానం అంటే కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు ప్రభుత్వం తరుపున ఉచితంగా అందిచ్చే విధానం అని, పీపీపీ మోడల్ లో కట్టిన మెడికల్ కాలేజీలలో ఫ్రీ సీట్లు పెరుగుతాయని దీనివల్ల ఎక్కువ మంది పేద విద్యార్థులు తమ డాక్టర్ కలను నెరవేర్చుకోవచ్చు అన్నారు. అంతేకాకుండా పేదలకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్యం కూడా అందుబాటులోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శిరెడ్డి పావని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ కుసుమంచి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ఇరిగేషన్ కార్పోరేషన్ బోర్డు డైరెక్టర్ కోటగిరి నారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు పతివాడ రాజేష్ , వేమకోటి గిరిబాబు, జిల్లా పాదాధికారులు, జిల్లా నియోజకవర్గ మండల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.